# సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- భారతదేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దే
- మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



3


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



తిరుపతి నెల్లూరు



శుక్రవారం 20 అక్టోబర్ 2023 పేజీలు : 6




# ఆయన కన్ను పడితే... ఖతమ్!

## ఇది నా అడ్డా...




ఓజిలి,

రాచపాళెం రెవెన్యూలో ఉన్న చెరువు కబ్జాలను నిలువురించకపోవడంపై ఇరిగేషన్, రెవెన్యూ, అధికారుల పాత్ర ఉందని చెప్పక తప్పదు. చెరువును ఆక్రమించి రహదారి ఏర్పాటు చేసిన వారిపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కంప్లైట్ చేయకుండా తాత్సారం వహిస్తున్నారు. ఇది భూ కబ్జాదారుల్లో ఏం కాదులే అన్న వైఖరి పెంపొందించేలా చేస్తోంది. ఇక కబ్జాలకు పాల్పడిన కబ్జాదారులపై అధికారులు క్షేత్రస్థాయిలో ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.అధికారుల నిర్లక్ష్యం, తప్పిదాలతో చెరువుల భూములు అన్యాక్రాంతమవుతున్నాయి.అధికార బలం ఉండడం.. దానికి అధికారుల అండ తోడవడంతో.. దేన్నయినా దోచుకోవడానికి బరితెగించిన ఓ నేత చెరువు గర్భాలను సహితం వదల్లేదు అధికారపార్టీని అడ్డం పెట్టుకుని ప్రభుత్వ భూములు, చెరువు భూములు, రైతులకు సాగునీరు అందించే వాగు పొరంబోకు స్థలాలు కబ్జాచేసి కోట్లు మింగడమే పనిగా ఓ బుకేటుగాడు పని కట్టుకున్నాడు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జాచేసి అడ్డగోలు గా పట్టా భూమిలోకి రోడ్డు ఏర్పాటు చేసి కోట్లు మూట కట్టుకున్న ప్రయత్నం చేస్తున్నాడు. దీనికి అధికారులు ప్రజాప్రతితులు ప్రోత్బలం ఉందంటూ ఆరోపణలు లేకపోలేదు. కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములను రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)

- అక్రమార్కుల కబంధహస్తాల్లో ప్రభుత్వ, చెరువు భూములు
- 'కట్టప్ప' పాత్ర పోషిస్తున్న రెవెన్యూ శాఖ, ఇరిగేషన్ శాఖ
- కబ్జాలే పనిగా పెట్టుకున్న భూమయ్యగాడు..
- ఓజిలి. రాచపాళెంరెవెన్యూలో మరో భూమాయ
- ప్రభుత్వ, చెరువు స్థలంలో లేఅవుట్లోకి అక్రమ రాజ్య మార్గం
- అనుమతులు లేకుండానే చకచకా పనులు

2





# గెలుపే లక్ష్యంగా.... గడపగడపకూ

- వాడవాడలా వేడుకగా ప్రజల్లోకి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి
- వెంకటగిరి నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం,
- గేర్ మార్చిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి
- సేవకుడిగా ప్రజా క్షేత్రంలోకి దూసుకెళ్తున్న వైనం
- వేంకటగిరి నియోజకవర్గంలో నేదురుమల్లి హవా...

2


టార్గెట్ 2024 ఎన్నికలు

గతం కన్నా భిన్నంగా ప్రజాభిమానం చూరగొంటున్నా నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి.అవినీతి, మాఫియా, అక్రమాలను ప్రోత్సహించని నేత గా కీర్తి అందుకొన్న రామ్ కుమార్ రెడ్డి. తండ్రి బాటలో పయనిస్తూ సరికొత్త రాజకీయాలకు నాంది పలుకుతూ వేంకటగిరి శ్రీ పోలేరమ్మ తల్లి జాతరను రాష్ట్ర పండుగ గా జరిపించి ప్రశంసలు అందుకున్నారు. జాతర విజయవంతం చేసి రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు ఘటించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని క్రమం తప్పకుండ చేస్తూ... ప్రజల్లో ఆదర్శం గా నిలిస్తున్నారు. ప్రజా క్షేత్రంలోనే ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తున్నారు. వెంకటగిరిలో వైసీపీ నాయుకులు, కార్యకర్తలులకు నిరంతరం అందుబాటులో ఉంటూ తన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. 2024 లో తిరుపతి పార్లమెంట్ పరిధిలో 7 నియోజకవర్గాల విజయం పై దృష్టి సారించి తన విజయానికి సోపానాలు వేస్తున్నారు.

వెంకటగిరి ప్రతినిధి ప్రజాప్రశ్న

ప్రజాప్రశ్న
శుక్రవారం 20 అక్టోబర్ 2023

# ఆయన కన్ను పడితే ఖతమే !




- జాతీయ రహదారినిఆనుకుని దర్జాగా భూదందా అధికారులు మౌనం..
- ఆ భూ కేటుగాడికి అధికారులు, ప్రజాప్రతినిధులు అండ
- రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులుఆక్రమణలపై ఉక్కు పాదం మోపాలని మండల ప్రజలు

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి, రాచపాళెం రెవెన్యూలో ఉన్న చెరువు కబ్జాలను నిలువరించకపోవడంపై ఇరిగేషన్, రెవెన్యూ, అధికారుల పాత్ర ఉందని చెప్పక తప్పదు. అక్రమార్కుల పాలిట కల్పతరువుగా మారుతోంది. అధికారం అడ్డుగా కొందరు నాయకులు యదేచ్ఛగా ఆక్రమణలకు పూనుకుంటున్నారు..గుంట-మిట్ట, వాగు-వంక, దారి-రహదారి అన్న బేధం లేకుండా కబ్జా చేసేస్తున్నారు.కళ్లెదుటే ఇదంతా జరుగుతున్నా రెవెన్యూ యంత్రాంగం చేష్టలుడిగి చూస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి రెవెన్యూ శాఖ , ఇరిగేషన్ శాఖ,కట్టప్ప' పాత్రను పోషిస్తుండటంతో విలువైన ప్రభుత్వ భూములు,స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయన్న విమర్శలు అనేకం..ఓజిలి, రాచపాళెం రెవెన్యూలో ఉన్న చెరువు కబ్జాలను నిలువరించకపోవడంపై చెరువులు ఆక్రమణకు గురి కావడం ఇందుకు నిలువెత్తు ఉదాహరణ.దీంతో అక్రమార్కులు ఇప్పుడు చెరువు, పోరంబోకు స్థలాలపై కన్నేస్తున్నారు. ఎక్కడికక్కడ పోరంబోకు స్థలాల్లో అక్రమ లేఔట్ లు కట్టేస్తూ తగ్గేదేలే అంటూ దూసుకుపోతుండటం గమనార్హం. ఇదంతా రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారుల కళ్లెదుటే జరుగుతున్నా రెవెన్యూ శాఖాధికారులు , ఇరిగేషన్ శాఖ అధికారులుపట్టించుకోని పరిస్థితి. పట్టించుకుంటే అధికారపార్టీ నాయకుల నుంచి ఒత్తిళ్లు, బెదిరింపులు వస్తుండటంతో మిన్నకుండటమే మంచిదని రెవెన్యూ అధికారుల , ఇరిగేషన్ శాఖ,భావన. ఆక్రమణలను అడ్డుకున్న రెవెన్యూ అధికారులపై కొందరు అధికారపార్టీ నాయకులు బెదిరింపులకు దిగిన సంఘటనలూ ఉండటంతో రెవిన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులుకట్టప్ప పాత్ర పోషించడమే మంచిదని మిన్నకుండిపోతున్నారని గమనార్హం.అధికారపార్టీని అడ్డం పెట్టుకుని ప్రభుత్వ భూములు, చెరువు భూములు, రైతులకు సాగునీరు అందించే వాగు పొరంబోకు ప్రభుత్వ భూములనుకబ్జాచేసి కోట్లు మింగడమే పనిగా కేటుగాడు పని పెట్టుకున్నాడు.ఆ భూ కేటుగాడు చేసే భూదందాలు, అక్రమాలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు అండదండలు పుష్కలంగా ఉండడంతో రోజుకో భూకబ్జాకు పాల్పడుతూ భూమాయలకు పాల్పడుతు న్నాడు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ చెరువులనుకబ్జాచేసి అడ్డగోలుగా పట్టా భూమిలోకి రోడ్డు ఏర్పాటు చేసి కోట్లు మూటగట్టుకున్న నాయకుడే ఓజిలి, రాచపాళెం రెవెన్యూలో ఉన్న ప్రభుత్వ భూములనూ మాయం చేస్తున్నాడు.. సామాన్యుడు సెంటు భూమిని అక్రమిస్తే రాబందులు వాలిపోయే రెవెన్యూ, ఇరిగేషన్ అధికార యంత్రాంగం కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమించి కోట్ల రూపాయలకు విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్న పుల్లల పుల్లయ్యకు కొంతమంది సంబంధిత అధికారులు పుష్కలంగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆరోపణలు గుప్పు మంటున్నాయి. ఎక్కడైనా ఖాళీ జాగా కనిపిస్తే చాలు ఈ కబ్జాదారుడు వాలిపోయి పరిసర ప్రాంతాల్లో పట్టా భూములు కొనుగోలు చేసి చెంతనే ఉన్న ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమించడంలో సిద్ధహస్తుడు ఇతగాడికి అధికార పార్టీ రాజకీయ అండదండలు ఉండడంతో దర్జాగా కబ్జాలకు పాల్పడుతున్నాడు. ఓజిలి జాతీయ రహదారి పక్కనే ఉన్న చెరువు భూమిపై ఈ కబ్జాదారుడు కన్ను పడింది. పక్కాగా ప్లాన్ రచించి ఓజిలి రాచపాళెం గ్రామ రెవెన్యూ పరిధిలోని కొంత భూమిని కొనుగోలు చేసి మట్టి తోలుతున్నట్టు తోలి చెరువు సంబంధించిన నాలుగు ఎకరాల వరకు భూమిని ఆక్రమించి మట్టితో చదును చేసి ఏకంగా జాతీయ రహదారికి ప్రభుత్వ భూమి నుండి దర్జాగా రాజమార్గాన్ని ఏర్పాటు చేశాడు. ఇంత తతంగం జరుగుతుంటే రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పలు విమర్శలకు తావునిస్తుంది. దీనిపై జిల్లా ఉన్నత అధికారులు దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# గెలుపే లక్ష్యం గడపగడపకూ... రామ్‌కుమార్‌రెడ్డి



**వెంకటగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంఉత్సాహంగా సాగుతోంది. గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజాప్రతి నిధులకు ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమం వేడుకగా సాగుతుంది . వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు .కానీ చాలా చోట్ల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ను ఎమ్మెల్యేలు,ఎంపీలు,అధికారులు, వైసీపీ శ్రేణులు చేయడం లేదు, అయితే రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతిజిల్లావైసీపీఅధ్య క్షులు,వెంకటగిరినియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమా ర్ రెడ్డిమాత్రం తనదైనశైలిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా క్షేత్రంలోకి దూసు కెళ్ళుతున్నారు.గ్రామాల్లో ఏమైనా సమస్యలు రామ్ కుమార్ రెడ్డి దృష్టికి వస్తే అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు . తమ సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌కి తమ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని రామ్ కుమార్ రెడ్డి నీ ప్రజలు దీవిస్తున్నారు. మేనిఫెస్టో లో పేర్కొన్న అన్ని హామీలను నెరువేరుస్తున్నామని ప్రజాప్రతినిధులు ప్రజలకు రామ్ కుమార్ వివరిస్తున్నారు.

## స్టైల్ మార్చి ప్రజా క్షేత్రంలోని దూసుకెళ్ళుతున్న రామ్ కుమార్ రెడ్డి

దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వారసులుగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ ఉన్నప్పుడు రాష్ట్ర విభజన తో కాంగ్రెస్ ఉనికి కోల్పోవడం తో బీజేపీ లో రామ్ కుమార్ రెడ్డి చేశారు. కేంద్రం లో బిజెపి అధికారం లో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ కి ఉనికి లేదు,దింతో రామ్ కుమార్ రెడ్డి కి పెద్దగా గుర్తింపు రాలేదు. దింతో అన్యూహంగా 2019లో వైసీపీ లో రామ్ కుమార్ రెడ్డి చేరారు. కానీ వేంకటగిరి టికెట్ మాత్రం రాలేదు. అయినా పార్టీ విధేయుడు గా ఉండటం తో సియం జగన్ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు.ఆ తరువాత వేంకటగిరి లో అనూహ్యమైన రాజకీయ విబేధాలుఏర్పడ్డాయి. వైసీపీ ఎమ్మెల్యే అనం రామనారాయణ రెడ్డి వైసీపీ విడి టిడిపి లో చేరారు. తరువాత జగన్మోహన్ రెడ్డి వెంటనే నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నీ నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త, ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. దీనికి తోడుగా తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్ష బాధ్యతలు కుడా రామ్ కుమార్ రెడ్డికి అప్పగించారు.ఇలా మూడు పదవులు చేపట్టిన రామ్ కుమార్ రెడ్డి సమర్ధ వంతం గా బాధ్యతలు నిర్వహిస్తు పార్టీ బాధ్యతలు భుజ సంస్కందలపై వేసుకొని పార్టీ లో ఎటువంటి వివాదాలకు చోటు ఇవ్వకుండా ముందుకు సాగుతున్నారు.అంతేకాకుండా వేంకటగిరి కోటపై వైసీపీ జెండా ఎగురవేసేందుకు రామ్ కుమార్ రెడ్డి సిద్ధం అయ్యారు.

## తిరుపతి పార్లమెంట్ పరిధిలో 7నియోజకవర్గాల గెలుపు పై రామన్న ఫోకస్

రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ 2024 అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు.ఇందులో భాగంగానే వైనాట్ 175 అనే నినాదంతో ముందుకు వెళ్తున్న నేపథ్యంలో రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వేంకటగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వైనాట్ తిరుపతి 7 నియోజకవర్గలు అంటూ ఫోకస్ పెట్టి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## తండ్రి బాటలోకి తనయుడు రామ్ కుమార్ రెడ్డి

దివంగత మహా నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నేదురు మల్లి జనార్దన్ రెడ్డి రాజకీయం గురుంచి ప్రత్యేకంగా చెప్పానాక్కర్లేదు రాజకీయాల్లో అయన మహా ప్రస్థానం కథలు కథలు గా చెప్పుకుంటారు. అలాంటి నేత తనయుడు రామ్ కుమార్ రెడ్డి లెట్ గా రాజకీయాల్లోకి వచ్చారు. రామ్ కుమార్ రెడ్డి వచ్చిన కొత్తల్లో జనార్దన్ రెడ్డి స్థాయి రాజకీయాలు చేయడం లేదు అంటూ విమర్శలు వచ్చాయి. సుమారు 5ఏళ్ల పాటు ఇదే టాక్ నడిచింది. కాంగ్రెస్, బీజేపీ నీ విడి వైసీపీ లో చేరాక కుడా ఒక్క సంవత్సరం పాటు అదే టాక్ నడిచింది. ఆ తరువాత రామ్ కుమార్ రెడ్డి పూర్తి స్థాయి పొలిటికల్ లీడర్ అయ్యారు.రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వేంకటగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త గా మూడు బాధ్యతలు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సమర్ధ వంతం గా నిర్వహిస్తు సరికొత్త రాజకీయాలకు తెరలేపారు. ఇప్పుడు తండ్రి బాటలో తనయుడు పయనిస్తున్నారు. కానీ ఇంకా స్పీడ్ పెంచాలని నేదురుమల్లి అభిమానులు కోరుకుంటున్నారు.

## జిల్లా స్థాయి రాజకీయాలు కాదు..


రాష్ట్ర, కేంద్ర రాజకీయాల్లో కి అడుగు పెట్టాలి దివంగత మహా నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నేదురు మల్లి జనార్దన్ రెడ్డి వారసుడు గా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన రామ్ కుమార్ రెడ్డి జిల్లా స్థాయి రాజకీయాలతో పాటు రాష్ట్ర, కేంద్ర స్థాయి రాజకీయాల్లోకి వెళ్ళాలి, రామ్ కుమార్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి ఆశయం కుడా అదే,జనార్దన్ రెడ్డిలాగా రాజకీయాల్లో చెరగనిముద్ర వేయాలయానేది నేదురు మల్లి అభిమానులు చీరకాల కోరిక అదే మరి చూడాలి రామన్ననిర్ణయం ఎలా ఉంటుందో?

## తప్పు చేయడు.. తప్పు చేయనివ్వడు

నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం, ఎక్కడ కుడా ఆయన తప్పు చేయమని చెప్పారు. ప్రోత్సహించారు. తప్పును తప్పుగా, ఒప్పు ను ఒప్పుగానే చెప్పడం ఆయన నైజం, ముక్కు సూటిగా మాట్లాడడం వల్ల ఆయన అంటే కొంచెం అయిష్టంగా ఉండటం సహజం, అబద్దాలు చెప్పి ఆకాశం వైపు చూపే కంటే, నిజం చెప్పి సరిదిద్దడమే కరెక్ట్ అనీ నమ్మి ముందుకు సాగుతున్నారు రామన్న, కానీ రాజకీయాల్లో అబద్ధం ఇంపుగా ఉంటుంది. కానీ రామన్న కు అది చేత కాదు, అందుకే నిదానంగా అయినా రామన్న మాటే కరెక్ట్ అంటున్నారు నాయకులు, కార్యకర్తలు, అభిమానులులి

## వేంకటగిరి రామన్న దే ఈ సారి

వేంకటగిరి శాసన సభ్యులు అనం రామనారాయణ రెడ్డి వైసీపీ నీ విడి టిడిపి లో చేరాక, వేంకటగిరి వైసీపీ పగ్గాలు చేపట్టాక అందరూ కుడా టిడిపి కి ఫ్రీ టికెట్ అనీ కామెంట్ చేశారు. కానీ రామన్న వేంకటగిరి నీ ఛాలంజ్ గా తీసుకోని ఎవ్వరి ఊహలకు అందని విధంగా ప్రజా క్షేత్రం లోకి వెళ్లి ప్రజలతో మమేకం అయ్యి వారి సమస్యలు పరిష్కరిస్తూ అందరి అందరి ఆధారాభిమానాలు అందుకొని ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఇప్పుడు వేంకటగిరి కోట పై రామన్న జెండా ఎగురావేయడం తథ్యం అంటూ విమర్శకులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



ప్రజాప్రశ్న శుక్రవారం 20 అక్టోబర్ 2023

# మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు అన్యాయం

▶▶ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు గౌడ్



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన మహిళా రిజర్వేషన్ బిల్లులో 50 శాతానికి పైకిగా ఉన్న ఓబీసీ మహిళలకు తీరని అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు విమర్శించారు నెల్లూరు నగరంలోని రాధా గెస్ట్ ఇన్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్న బీసీలు మాత్రమే ఇంకా వెనకబడే ఉన్నారన్నారు ఓబీసీ మహిళల వాటా తేల్చకుండా మహిళా సాధికారత సాధిస్తాం అనడం పెద్ద భూతకమని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వల్ల ఆధిపత్య కులాలకే న్యాయం జరిగిందన్నారు 128 వ రాజ్యాంగ సవరణ బిల్లు 73, 74 వ రాజ్యాంగ సవరణ చట్టాలకు వ్యతిరేకమన్నారు. బీహార్లో జన గణనను కులాలవారీగా చేపట్టారని ఆంధ్ర ప్రదేశ్ లో కూడా నవంబర్ 15 నుంచి చేస్తామని హామీ ఇచ్చారని దీనిని వెంటనే పారదర్శకంగా చేపట్టాలన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత దేవరాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బీసీ హక్కులకు సంబంధించి అన్ని ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తూనే ఉన్నాయన్నారు కులగణాలను తక్షణం చేపట్టాలని డిమాండ్ చేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం తమ వాటా తమకు దక్కాలని ఉన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకుంటే చేతల్లో చూపాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేతలు బ్రహ్మానంద శర్మ, అన్నవరపు నాగమల్లేశ్వర రావు, కుమ్మర క్రాంతి కుమార్ , విజయమ్మ, చిలకపాటి మాలాద్రి, కిషోర్, కృష్ణప్రియ, మహేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు కుటుంబానికి పరామర్శ

▶▶ ప్రవీణ్ మృతి చెందడం చాలా బాధాకరం

▶▶ పార్టీకి తీరని లోటు ▶▶ పులివర్తి సుధా రెడ్డి



**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి మండలం చంద్రగిరి పట్టణానికి చెందిన మాజీ టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు,టిడిపి కార్యకర్త ఏ . ప్రవీణ్ రెడ్డి కుటుంబ సభ్యులను చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి నాయకులు, కార్యకర్తల తో కలిసి పరామర్శించడం జరిగింది. టిడిపి కార్యకర్త ప్రవీణ్ పార్టీకి తీరని లోటు. పార్టీకి చేసిన సేవలు మరువలేమని తెలిపిన పులివర్తి సుధా రెడ్డి.ప్రవీణ్ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపిన పులివర్తి సుధా రెడ్డి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ప్రధాత సీఎం జగన్



▶▶ వైద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి సీఎం జగన్ మోహన్ రెడ్డి

▶▶ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి

▶▶ వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** దేశంలో ఎక్కడా లేనివిధంగా వైద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అని వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ తెలిపారు. ఓజిలి మండలం లోని చిలమాను చేను గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి ప్రారంభిం చారు. క్యాంపులో అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. ప్రజ లకు అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం ద్వారా మండలం వ్యాప్తంగా ప్రతి సచివాలయంలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ఉచితంగా వైద్య పరీక్షలు చేయడం, మందు లు ఇవ్వడంతో పాటు అవసరమైతే పెద్ద పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని తెలిపారు. విధంగా రాష్ట్ర చరిత్రలో ప్రభుత్వ వైద్యులు ఇంటి వద్దకు వచ్చి పేద ప్రజల ఆరోగ్యక్షేమాలు తెలుసుకుని సేవలుజగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్ర ప్రజల ఆరోగ్య ప్రదాతగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిలుస్తారని వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ అన్నారు. ఓజిలి మండలం లోని చిలమాను చేను గ్రామంలో ఎంపీడీవో రజనీకాంత్ అధ్యక్షతన సర్పంచులు గోవిందు సుధా, పి.సాయిరాం, చల్లా హంస వేణి ఆధ్వర్యంలో ప్రజలకు జగనన్న వైద్య సురక్షా కార్యక్రమం గురువారం దిగ్విజయంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, ఎంపీడీవో రజినీకాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అన్ని విభాగాలకు చెందినవైద్య సౌకర్యాలతో ఈశిబిరాలు జరుగుతున్నా యన్నారు. నాణ్యమైన మందులు, పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అన్ని రకాల వైద్యపరీక్షలు కూడా చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ సంపూర్ణ వైద్యసేవలందించాలన్న దృఢసంకల్పంతో సీఎం జగన్మోహ న్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు శ్రీకారం చుట్టారని వివరించారు. ఇప్పటికే ఈ శిబిరాలను ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకుంటున్నారని కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలందిస్తున్నందునే జగనన్న ఈ మహోత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పోరేట్ వైద్యం అందుతోందని చెప్పారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పాత పేషెంట్ల విషయంలో వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చికిత్స అనంతరం వీరు వాడాల్సిన మందులు ఎంత ఖరీదైనా సరే వారికి అందించాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రజనీకాంత్ వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ భాషా ,సర్పంచులు గోవిందు సుధా, పి.సాయిరాం, చల్లా హంస వేణి , వైద్యులు మాధవ్, హిమజ,వినేష్, శ్రీకాంత్, మనీ మహి, వైకాపా నాయకులు గోవింద పోలయ్య, వెంకట రమణయ్య( కె.వి) కార్యదర్శి మస్తాన్, సచివాలయ సిబ్బంది, నాయకులు , అధికారులు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.





# సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం : కాకాణి

**పొదలకూరు, ప్రజాప్రశ్న :** భారతదేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలం వావింటపర్తి గ్రామంలో గురువారం ఆయన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ గ్రామాలను దాటి బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సచివాలయ వ్యవస్థను అమలు చేస్తున్నాడని తెలిపారు. తాను జడ్పీ చైర్మన్ గా ఉన్న సమయంలో ఈ ప్రాంతాలకు తారు రోడ్లు నిర్మించానన్నారు. ఆ తర్వాత ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. పేదరికాన్ని జయించాలి.. పేదరికాన్ని అధిగమించాలి.. ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే.. ఆ కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన అవసరమవుతుందన్నారు దాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంతాన్ని హేమాహేమీలు పాలించారని పేర్కొన్నారు. స్వర్గీయ ఏసీ సుబ్బారెడ్డి నుంచి నువ్వుల వెంకటరత్నం నాయుడు వరకు.. వారు ఏ పార్టీలో పనిచేసినా పేదవాడి గురించి ఆలోచించారని, పేదవాడి సంక్షేమం గురించి.. పేదవాడికి అండగా నిలవాలని పనిచేశారని చెప్పారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రజల సమస్యలను పట్టించుకోడని, ఎవరికీ అండగా నిలబడడని పేర్కొన్నారు.తనను, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని తిడుతూ పొద్దు గడుపుతున్నాడని విమర్శించారు. తాను చేసిన అభివృద్ధి గురించి చెప్పే పరిస్థితి లేకపోవడంతో తమపై ఆరోపణలు చేస్తున్నాడన్నారు. సోమిరెడ్డి గ్రామాల్లోకి వెళితే ఉద్రిక్తతలు సృష్టించే విధంగా మాట్లాడటం తప్ప, తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒకే ఒక్క ఆదేశంతో చుక్కల భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరించారని చెప్పారు. 2 లక్షల 80 వేల ఎకరాల చుక్కల భూములకు సంబంధించి సమస్య పరిష్కారమైందన్నారు.పేదవాడికి అండగా నిలబడడం ..పేదవాడికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడం ..పేదవాడికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం.. ఆరోగ్య భద్రత కల్పించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. తొలుత ఆయన గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రారంభించారు. అలాగే ఒక కోటి 13 లక్షల రూపాయల తో నిర్మించిన వనంతోపు- మొగళ్లూరు రోడ్డును ప్రారంభించారు.అనంతరం గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
శుక్రవారం 20 అక్టోబర్ 2023

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం





▶▶ ఓజిలి మండలం తెదేపా నాయకులు

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :**
ఓజిలి టిడిపి నేత ఓజిలి వెంకటయ్య కుమార్తె లాస్య, నిశ్చితార్థ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఇరు వైపుల బంధువుల సమక్షంలో నిశ్చితార్థ వేడుక గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం, మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు సుబ్రహ్మణ్యం రాజు కార్తీక్రాజు, కిషోర్ కుమార్,కోటి,ం ్ఫీ, ఈ వేడుకలో పాల్గొన్నారు రాజురాజకీయాలకు అతీతంగా నిశ్చితార్థ వేడుకకు పలువురు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు కార్తీక్రాజు, కిషోర్ కుమార్,కోటి,రఫీ, ఈ వేడుకలో పాల్గొన్నారు.

# అసత్యాలు,అబద్ధాలతో కలగలిపి పుట్టింది వైసీపీ



▶▶ మఠం భూములకు వారసులుగా ఎమ్మెల్యే అనుచరులు

▶▶ ప్రభుత్వ భూముల ఆక్రమణకు వైసిపికి పేటెంట్

▶▶ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన చరిత్రహీనులు

▶▶ మద్యపాన నిషేధంపై మడమతిప్పి మాట తప్పిన జగన్

▶▶ ఉద్యోగులను ,రైతులను, మహిళలను మోసం చేసిన మాయిల్ ఫకీర్

▶▶ టమారా విద్యలతో రాష్ట్ర సంపదను కొల్లగొట్టిన వైనం

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** అసత్యాలు ,అపద్దాలతో పుట్టిన పార్టీ వైసిపి అని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. “మీ ఇంటికి మీ పులివర్తి నాని”, “బాబుతో నేను”కార్యక్రమంలో భాగంగా 44వ రోజు అయిన గురువారం తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ జనార్ధన్ కాలనీలో పులివర్తి నాని నాయకులతో కలిసి ఇంటింటికి కరపత్రాలు పంచారు. గ్రామానికి చేరుకున్న నానికి కాలనీవాసులు, నాయకులు గజమాలవేసి, పూల వర్షం కురిపిస్తూ అఖండ స్వాగతం పలికారు. నాని అందరినీ పేరుపేరునా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకుంటూ, చంద్రబాబు నాయుడుని అక్రమంగా ఏ విధంగా అరెస్టు చేసి జైలులో పెట్టారో వివరిస్తూ ముందుకు సాగారు. కాలనీవాసులు తమకు పూర్తిగా మౌలిక సదుపాయాలు కొరవడినట్లు వాపోయారు. తాగునీటికి కటకటలాడాల్సి వస్తుందన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో వచ్చి చెప్పిన మాటలకు మోసపోయామని, తమ కష్టాలను తామే కొనితెచ్చుకున్నామని వివరించారు. ఎన్నికల ముందు చెప్పిన మాటలను పూర్తిగా మరిచిపోయి గ్రామాలలోకి రావటం వైసిపి వారు మానివేశారని తెలిపారు. 2024 ఎన్నికలలో తాము మోసకారులకు ఏ విధంగా బుద్ధి చెప్పాలో ఇప్పటికే నిర్ణయించుకున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న పులివర్తి నాని అనే మీకు అఖండ మెజారిటీ సంపాదించి పెట్టడానికి తామంతా కంకణబద్దులమై ఉన్నామన్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని వారితో మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి తో పాటు ఆయన అనుచరులు మఠం భూములకు వారసులుగా మారారని ఎద్దేవ చేశారు. వైసీపీ నాయకులు ప్రభుత్వ భూములు ఆక్రమణకు పేటెంట్ హక్కు పొందినట్లు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే పలు పదవులను పొంది చంద్రగిరిలో ఉన్న ప్రభుత్వ భూములు, వాగులు, వంకలు ,చెరువులు, అడవి భూములను దోచుకుంటున్నారని చెప్పారు. చెవిరెడ్డి కాలంలో చంద్రగిరిలో జరిగిన అభివృద్ధి శూన్యమని, చెప్పుకోదగిన పరిశ్రమ గాని, కంపెనీ గాని లేకపోవటం ఇక్కడ ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కోల్పోవడానికి దారితీసిందని తెలిపారు. ఎమ్మెల్యే తన అనుచరులతో యువతకు మత్తు పదార్థాలు సరఫరా చేసి పూర్తిగా నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రపంచంలో రాజధాని లేని రాష్ట్రంగా మార్చారు.

ఆంధ్రప్రదేశ్ ను జగన్ అండ్ కో వైసిపి నాయకులు ప్రపంచంలోనే రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని పులివర్తి నాని అన్నారు. మూడు రాజధానులు అంటూ ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించడానికి పూనుకున్నారని తెలిపారు. పరదాల చాటున పర్యటించే ముఖ్యమంత్రి మనకు అవసరమా అంటూ అన్ని వర్గాలు ప్రజలు ఇప్పటికే ఆలోచిస్తున్నట్లు తెలియజేశారు. విత్తనాలు, ఎరువులు, యంత్ర పనిముట్లు ఇవ్వకుండా, కరెంట్ ఛార్జీలు పెంచి రైతన్నలను నడ్డి విరిచారని చెప్పారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా, విదేశా విద్యోన్నతి పథకం కింద ఆర్థిక సహాయం లేకుండా పూర్తిగా అంధకారంలోకి నెట్టేసారన్నారు. మహిళల పొదుపు సొమ్ములను గుట్టుచప్పుడు కాకుండా కాజేసి మోసం చేశారని విమర్శించారు. మహిళా సంఘాలకు బీమా పథకాన్ని రద్దు చేశారన్నారు. ఎన్నికలకు ముందు మద్యపాన నిషేధాన్ని దశలవారీగా అమలు చేస్తానని చెప్పి, మడమతిప్పి, మోసం చేశారని వివరించారు. కల్తీ మద్యాన్ని విపరీతమైన రేట్లు తో అమ్ముతూ జగన్ తన సొంత ఖజానాను నింపుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మాయల్ ఫకీర్ గా అవతారమెత్తి టక్కుటమార విద్యలతో రాష్ట్ర సంపాదన కొల్లగొట్టి అన్ని వర్గాల వారిని ఇబ్బంది పెడుతున్నారని తెలియజేశారు. అసత్య అపద్ద మాటలతో పాలన సాగిస్తున్న వైసీపీకి 2024 ఎన్నికలలో ఘోర పరాభవం తప్పదని హెచ్చరించారు. ప్రజలందరూ కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ,మహిళలు ,యువత, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన

▶▶ చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ

▶▶ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గం ఎర్రవారిపాలెం మండలం ఎర్రవారిపాలెం పంచాయితీ బండకాడపల్లి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య కుమార్తె వివాహానికి నాయకులు కార్యకర్తలతో కలిసి హాజరైన చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై కొరడా తప్పదు

▶▶ సూళ్ళూరుపేట నూతన సిఐ ఎం. మధుబాబు

▶▶ అక్రమ గంజాయి రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

▶▶ చట్ట వ్యతిరేక పనులకు పూనుకుంటే ఉపేక్షించేది లేదు

▶▶ సూళ్ళూరుపేట నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన

▶▶ ఎం. మధుబాబు వెల్లడి..



**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)**
తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. మధుబాబు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తాము విధులను నిర్వహిస్తామన్నారు.పారిశ్రామిక అభివృద్ధి చెందిన ఈ ప్రాంతంలో ప్రధానంగా సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఈ మార్గం గుండా అక్రమ గంజాయి తరలిపోతుందని వాటిని నియంత్రించేందుకు ప్రత్యేక తనిఖీలను ఏర్పాటు చేస్తామన్నారు.చట్ట వ్యతిరేక పనులకు పూనుకునే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్షించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు.శాంతి పద్ధతుల పరిరక్షణకు అందరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## నృత్య కళాకారిణులకు జ్ఞాపికలు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు శ్రీ సాయిసత్సంగ నిలయంలో శ్రీ విజయ దుర్గా అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలలో భాగంగా బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో గూడూరు శ్రీ శివలలిత భరత నాట్య కళాక్షేత్రం విద్యార్థులు,గురువు శ్రీ పిండి మల్లిక అధ్వర్యంలో యామిని,సుహర్షిణీ,ప్రజ్ఞా శ్రీ, లేక్య,నేహా,మిథున్,మోక్ష శ్రీ,సాయి ఐశ్వర్య,కృతిక,దాన్వి,కారుణ్య,మనశ్వని,ఛాయ ప్తి,అమూల్య,షమిత, అనూష సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది.ప్రదర్శనల అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త,శ్రీ సాయి సత్సంగ నిలయం నిర్వహకులు శ్రీ కోట సునీల్ కుమార్ స్వామి చేతుల మీదుగా నృత్య కళాకారులు జ్ఞాపికలను అందుకున్నారు.నృత్య కళలను ప్రోతహిస్తున్న నృత్య గురువు పిండి మల్లికను,చిన్నారుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా సునీల్ స్వామి అభినందించారు.



ప్రజాప్రశ్న

శుక్రవారం 20 అక్టోబర్ 2023

# చంద్రగిరి ఎమ్మెల్యే గా పులివర్తి నాని కి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

- గెలిచిన ఆరు నెలల్లో చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి ఎమిటో చేసి చూపిస్తాం
- టిడిపి అధికారంలోకి రాగానే మహిళలకు, యువతకు ఉపాధిని కల్పిస్తాం
- పులివర్తి వినీల్
- చంద్రబాబు అక్రమ అరెస్టుపై పల్లె పల్లెలో “బాబుతో నేను” కరపత్రాల పంపిణీ..



**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టుకు నిరసనగా “బాబుతో నేను” మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమం తో కరపత్రాలను చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ప్రతి పల్లెలో, ప్రతి వాడలో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.గురువారం సాయంత్రం పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీ లో పులివర్తి వినీల్ పర్యటించారు. ముందుగా తమ గ్రామానికి వచ్చిన పులివర్తి వినీల్ కు మహిళలు, హారతులతో నాయకులు,కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. వినీల్ కరపత్రాలను పంచుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, పక్షపూరితమైన రాజకీయ కోణంతో ముడిపడి ఉందని, లోకేష్ బాబు పై కూడా అక్రమ కేసులు బనాయించాలని, ఎదురులేని మూర?పు పరిపాలన చేయాలని వైసిపి చూస్తున్నట్లు వినీల్ అన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలను సిఐడి అధికారులు పొందుపరచలేదని వీటన్నిటికీ 2024లో టిడిపి ని భారీ మెజారిటీ తో గెలిపించుకుంటాం. చంద్రగిరి నియోజకవర్గానికి సమర్ధవంతమైన నాయకుడు పులివర్తి నాని.నానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వినీల్ కోరారు. గెలిచిన ఆరు నెలల్లో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తాం.ఈ నాలుగేళ్లలో చంద్రగిరి నియోజకవర్గం లో అభివృద్ధి ఏమాత్రం జరిగిందో ప్రజలకు వివరిస్తూ వాడవాడలలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.



# ఆహా.. బ్రహ్మాండనాయకుని వైభవం..!

- మోహినీ అలంకారంలో జగన్మోహనాకారుడు
- రాత్రి గరుడ వాహనంపై తిరుమలేశుడు
- మాఢవీధుల్లో విహరించిన వైకుంఠనాధుడు
- తరలివచ్చిన అశేష భక్త జనులు
- తిరుమలగిరుల్లో మార్మోగిన గోవింద నామస్మరణ
- తిరుమలలో వైభవంగా శ్రీవారి నవరాత్రి ఉత్సవాలు
- శోభాయమానంగా తిరుమల క్షేత్రం
- అలరించిన నృత్యాలు.. సాంస్కృతిక ప్రదర్శనలు



రాము ప్రత్యేకప్రతినిధి (ప్రశ్న న్యూస్) : కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన గురు వారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు మోహినీ రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. గజరాజులు ముందు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి పల్లకీసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

### మోహినీ అవతారం.... మాయా మోహ నాశనం

ఈ అలంకారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా వి లాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని స్వామివారు ఈ రూ పంలో చాటి చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయ ర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యు లు, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ అధికారులు పాల్గొన్నారు.

### వైభవంగా గరుడసేవ - భక్తులకు దేవదేవుడి సాక్షాత్కారం..!!

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో శ్రీ మలయప్పస్వామివారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై లక్ష్మీకాసుల మాల ధరించి భక్తులకు అభయమిచ్చారు. సాయంత్రం 6.30 గంటలకు గరుడసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

### భారీగా భక్తులు..

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడ వాహన సేవను దర్శించేందుకు తెల్లవారు జాము నుంచే భక్తులు గ్యాలరీల్లో వేచి ఉన్నారు. ఉదయానికల్లా గ్యాలరీలు భక్తులతో నిండిపో యాయి. ఉదయం 5 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభమైంది. తూర్పు–పశ్చిమ–ఉత్తరం–దక్షిణ మాడవీధుల్లో గల 200కు పైగా గ్యాలరీల్లో దాదాపు 2 లక్షల మంది భక్తులు కూర్చునే అవకాశముంది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. భారీగా తరలి వచ్చిన భక్త జనంతో తిరుమలగిరులు గోవింద నామంతో మార్మోగాయి.

### భక్తులకు సాక్షాత్కారం..

విశిష్ఠమైన గరుడ వాహన సేవలో గర్భాలయ మూలమూర్తికి వాడుతున్న మకర కంఠి, లక్ష్మీహారం, సహస్రనాయ కాసుల మాల, సుదర్శన చక్రమాల, మూల విరాట్ కు అలంకరించే పురాతనమైన విశేష ఆభరణాలు, శ్రీవిల్లి పుత్తూరు ఆండాళ్ తులసి, పుష్పమాల, చెన్నై నూతన ఛత్రాలను అలంకరించారు. తన నిత్య సేవక్నుగరుత్మంతుడిపై దేవదేవుడి వైభవంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. దీంతో, భక్తులు ఎవరూ ఇబ్బందులు లేకుండా కొండ మీదకు చేరుకొని గరుడ వాహన సేవను వీక్షించారు. టీటీడీ ఛైర్మన్ కరుణాకర రెడ్డి గ్యాలరీల్లో భక్తులతో మమేకమై టీటీడీ ఏర్పాట్ల పైన వాకబు చేసారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో కీలకఘట్టం అయిన గరుడసేవ భక్తులకు అరుదైన అనుభూతిని పంచింది.

### గరుడ వాహనం.... సర్వపాప ప్రాయశ్చిత్తం

పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.

### అలరించిన బిహు, సోంగి ముఖోటా, డ్రమ్స్ నృత్యం

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన గురువారం ఉదయం మోహినీ అలంకారంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన అపూర్వ కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మొత్తం 12 కళాబృందాల్లో 313 మంది కళాకారులు పాల్గొని ప్రదర్శనలిచ్చారు. బిహు అనేది అస్సాం రాష్ట్ర సాంప్రదాయ జానపద నృత్యం. ఇది సాధారణంగా వసంత రుతువును స్వాగతిస్తూ యువతీ యువకులు ప్రదర్శించే నృత్యం. 25 మంది కళాకారుల బృందం డప్పుల దరువులకు అనుగుణంగా లయబద్ధమైన అడుగులతో ఈ నృత్యాన్ని ప్రదర్శించారు. మహారాష్ట్రకు చెందిన జానపద నృత్యం సోంగి ముఖోటాను పూణేకి చెందిన రాజి బృందం ప్రదర్శించింది. 25 మంది సభ్యులు 25 కిలోల బరువున్న రంగురంగుల దుస్తులు ధరించి చక్కగా ప్రదర్శించారు. అదేవిధంగా, శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థుల మోహినీ అవతార నృత్య ప్రదర్శన భక్తులను సమ్మోహనపరిచింది. రాజమండ్రికి చెందిన దుర్గా నాగమణి బృందం చేసిన డప్పు నృత్యం కనువిందు చేసింది. హైదరాబాదుకు చెందిన అభిరామి బృందం ఒడిస్సీ నృత్యంతో అలరించారు. తెలంగాణ రాష్ట్రం, వరంగల్ ప్రాంతానికి చెందిన రాహుల్ బృందం కావడి నృత్యాన్ని ప్రదర్శించారు. రాజమండ్రికి చెందిన పి.సుమన్ డ్రమ్స్ విన్యాసాలతో ముగ్ధులను చేశారు. కొత్తగూడెంకు చెందిన పి.వాసు బృందం కోలాటాలతో అలరించారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లికి చెందిన పి.రవితేజ బృందం గోపిక కృష్ణుడు వేషధారణతో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. కర్నాటక రాష్ట్రం బళ్ళారి జిల్లా, కంప్లికి చెందిన కె. కృష్ణ బృందం కొంబు కహాలే అనే జానపద కళారూపాన్ని ప్రదర్శించి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. బెంగళూరు విద్యారణ్యపురికి చెందిన ఎస్.దివ్యశ్రీ సంకీర్తన కుసుమాంజలితో అలరించారు. తిరుమల బాలాజీ నగర్ కు చెందిన డి.శ్రీనివాసులు బృందం కోలాటాలతో అలరించారు. టీటీడీ జెఈవో సదా భార్గవి ఆదేశాల మేరకు ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనంద తీర్థాచార్యులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# పార్టీలో విధేయతకు పట్టం

- అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనబాక
- జిల్లా కార్యదర్శిగా బిందు రెడ్డి
- ఘనంగా సత్కరించిన అర్బన్ మండల కమిటీ

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** భారతీయ జనతా పార్టీలో పని చేసే విధేయులను పార్టీ గుర్తించి ప్రాధాన్యత ఇస్తుందని గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు పేర్కొ న్నారు. గురువారం గూడూరు రెండో పట్టణ పరిధిలోని బిజెపి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరావు, జిల్లా కార్య దర్శి బిందు రెడ్డిలను అర్బన్ మండల పార్టీ కమిటీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నా రు.అనంతరం బిజెపి సీనియర్ నాయకులు రాజా రామ్ లను నూతనంగా ఎన్నికైన వారు కలిసి ఆయన ఆశీర్వాదాలను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే నరేంద్ర, ఉపాధ్యక్షులు జివి నాయుడు, కార్యదర్శులు..భార్గవ్, గుంజి ప్రేమ సుందర్, చంటి, జానకిరాంపేట బూత్ అధ్యక్షులు.. వాసు నాయుడు, అక్బర్, అల్లా భాష, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.





ప్రజాప్రశ్న
శుక్రవారం 20 అక్టోబర్ 2023

# బాబు అరెస్ట్ ... రాజకీయ కుట్ర

- బాబుకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఇంటింటికి ప్రచారం
- నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా రిమాండ్ కి పంపి కక్ష సాధింపులు చేస్తున్న వైకాపా ప్రభుత్వం
- బాబుతో నేను డోర్ టూ డోర్ ప్రచారం కార్యక్రమం
- జగన్ నిరంకుశత్వంపై సునీల్ కుమార్ ధ్వజం

రాష్ట్రంలో వైసీపీ దుర్మార్గపు పాలన త్వరలోనే అంతమవుతుందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. బాబుతో మే ము కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి చంద్రబాబు అక్రమ అరెస్టు, వైసీపీ కక్ష సాధింపు చర్యలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. జ గన్ పాలన అంతా అవినీతి మయమన్నారు. సంక్షేమ పథకాలను చూపి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక కుట్రలు చేసి తప్పుడు కేసులు బనా యించి అరెస్ట్ చేయించారని విమర్శించారు. ఈ సందర్భం గా సైకో జగన్ డౌన్ డౌన్, టీడీపీ నాయకులపై పెడుతున్న అక్రమ కేసులను ఎత్తివేయాలి, చంద్రబాబును విడుదల చేయాలి అని టీడీపీ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగాఉండాలి.. ఆయన జైలు నుంచి త్వరగా విడుదల కావాలంటూ నిరసనలు చేపట్టారు. ఆలయాల్లో పూజలతో పాటు కొవ్వొత్తుల ప్రదర్శనలు, జలదీక్ష, దేవుళ్లకు మొక్కులతోచంద్రబాబుకు సంఘీభావం ప్రకటించారు.చంద్రబాబు అరెస్టు, జైలులో ఆయన పట్ల అధికారులు, ప్రభుత్వం వ్యవ హరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా ఆయన మండిపడ్డారు.చంద్ర బాబు విడుదలయ్యే వరకు నిరసనలను కొనసాగిస్తామని ప్రకటించి రోజువారీగా కార్యక్రమాలను చేపడుతున్నారు అని అన్నారు.

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** టీడీపీ అధినేత చంద్ర బాబు అరెస్టు, రిమాండ్ వెనుక రాజ కీయ కుట్ర ఉందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు.ఆయనపై మోపిన కేసుల్లో కనీస ప్రాథమిక ఆధారాల్లేవు అని సైకో జగన్ మా నాయకుడి పై అక్రమ కేసులు పెట్టారని వైకాపా అరాచకాలు, అకృ త్యాలను నిలువరించారు అని రానున్న ఎన్నికల్లో ఓటుతో సైకో జగన్ కు బుద్ధి చెప్పాలని. ప్రజల కు రాజ్యాంగబద్దంగా సంక్రమించిన హక్కుల్ని రూల్ ఆఫ్ లా ను కాపాడాలన్నారు.గూడూరు పట్టణం క్లస్టర్ 2- యూనిట్ నంబర్ -9 -11వ వార్డు గమళ్ళ పాలెం లో నాయకులు స్థానికులతో కలసి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఇంటింటికి తిరుగుతూ బాబు అక్రమ అరెస్ట్ గురించి ప్రజలకు వివరించి, ప్రజా వేదిక లో పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.స్కిల్ డెవలప్మెంట్ లో ఆక్రమణలు జరిగియాని గత 41 రోజులుగా జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారిని రిమాండ్ లో ఉంచారు.కేవలం కక్ష పూరితంగా ఈ సైకో ప్రభుత్వం వ్యవహరిస్తుందని బాబుతో మేము సైతం కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఇక్కడ ప్రజలకు బాబుతో నేను కరపత్రం అందిస్తుంటే అందరూ





బాధపడుతున్నారు. ఎప్పుడు ఈ సైకో ప్రభుత్వం నుండిమాకువిముక్తికలుగు తుందోఅ అడుగుతున్నారు.చంద్రబాబునాయుడు ఎక్కడైతే భవిష్యత్ కి గ్యారెంటి కార్యక్రమం నిలిపారో అక్కడ నుండి భువనేస్వరమ్మ గారు కార్యక్రమం ను ప్రారంబిస్తారని అన్నారు.చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్ కు దిగ్భ్రాంతికి గురై చాల మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయా రు.వారిని పరామర్శించే కార్యక్రమంలో బాగంగా వాకాడు మండలం తిరు మూరు గ్రామం నందు ప్రాణాలు కోల్పోయిన కార్యకర్త ను పరామర్శించే %శీ% దుకు భువనేశ్వరమ్మ. నియోజకవర్గం కు వస్తున్నారు.రాష్ట్ర హెూమంత్రి నారాయణ స్వామి మా భువనేశ్వరమ్మ గురించి నోటికొచ్చి నట్టు మాట్లాడారు.అంత స్థాయిలో ఉండి, వయస్సు లో పెద్దవారు అయి ఉండి స్థాయిని మరిచి దిగజారి మాట్లాడటం మంచి పద్ధతి కాదు. అధిష్టానం మెప్పు కోసం స్థాయి ని మరిచి పిచ్చి వారిగా మాట్లాడారు. మేము మాట్లాడగలం మాకు సంస్కారం ఉంది. కావున మీ ఇంట్లో వాళ్లకి చెప్తున్నాం అమ్మ మీ వారిని ఎక్కడైనా మంచి హాస్పిటల్ చూపించండి వయసు పెరిగే కొద్ది ఏది పడితే అది మాట్లాడుతున్నారు. రాబోయే ఎలెక్షన్ లలో మీ ప్రభుత్వానికి స్వస్తి చెప్పి చంద్రన్న పాలనకు స్వాగతం పలకడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,పట్టణమండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, దువ్వూరు రవీంద్ర రెడ్డి,జనార్ధన్ రెడ్డి,నరసింహ నాయుడు,నాజరుద్దిన్,అలీ హుస్సేన్,చంద్ర మౌళి,కస్తూరి గురవయ్య,రమణయ్య,రావుల శివ ప్రసాద్ గౌడ్,యువత బత్తిన ప్రనీత్ యాదవ్,సునీల్, దయాకర్, మహిళలు గుండాల లీలావతి, మట్టం శ్రావని రెడ్డి,గుండాల భారతి,రేవతి, సుధా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడమే ఆరోగ్య సురక్ష లక్ష్యం

- గూడూరు ఆర్డీఓ ఎం.కిరణ్ కుమార్



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని స్థానిక చిల్లకూరు వెంకట శేషమ్మ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించి ఆ ఇంటిలో నివాసం ఉంటున్న వారి ఆరోగ్య స్థితిగతులను పరిస్థితులను నమోదు చేయడం జరుగుతుందని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి అవసరమైన వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు.వార్డుల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ వైద్య శిబిరాల్లో వివిధ రంగాల్లో నిష్ణాతులు అయిన వేచి ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు రోగ నిర్ధారణ కోసం వివిధ రకాల పరీక్షలు ఉచితంగా వైద్య శిబిరంలో చేయడం జరుగుతుందని పేర్కొన్నారు . ప్రజలు ఈ ఆరోగ్య సురక్ష ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు



## మేరిగ మురళీధర్‌ను కలిసిన సుబ్రహ్మణ్యం రెడ్డి

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ శాసనమండలి ప్రభుత్వ విప్పు గా నియమితులైన మేరిగ మురళీధర్ ని, ఓసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి గురువారం నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం రెడ్డి మురళీధర్ కు పుష్ప గుచ్ఛం అందించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఇరువురి మధ్య కాసేపు ఆనందోత్సవాల చర్చ జరిగింది. 2019 ఎన్నికల ముందు పార్టీ ఇంచార్జిగా మీరు చేసిన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం చెప్పినట్లుగా మీరు నడుచుకుంటూ ప్రతి ఎన్నికల్లోను వైయస్సార్సీపీ గెలుపుకు మీరు చేసినటువంటి కృషి, మీ త్యాగం గుర్తించి మీకు ఎమ్మెల్సీగా మరియు ప్రభుత్వ విప్పుగా అవకాశం కల్పించారని సుబ్రహ్మణ్యం రెడ్డి అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అదేవిధంగా గూడూరు నియోజకవర్గ ప్రజలు అందరూ మిమ్మల్ని శాసనసభ్యులుగా ఆ తర్వాత రాష్ట్ర మంత్రిగా చూడాలని అత్యధిక శాతం ఓటర్లు కోరుకుంటున్నారని ప్రజల దాడిని మురళీధర్ ముందు ఉంచారు. ప్రజల అండదండలు మీకు అధికంగా ఉన్నందున ఖచ్చితంగా మీరు ప్రజలు అనుకున్నట్లు ఎమ్మెల్యేగా ,మంత్రిగా అవుతారని సుబ్రహ్మణ్యం రెడ్డి తన అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేశారు. మృదుస్వభావి, వివాద రహితులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి విధేయులు, విశ్వసనీయతకు, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం, అందరి వాడిగా గూడూరు ప్రజల్లో మంచి పేరు ను మురళీధర్ తెచ్చుకున్నారని ఆయన అన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి





- కాంట్రాక్టర్లను ఆదేశించిన ఆర్డీవో కిరణ్ కుమార్

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంజూరైన అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లు త్వరితగతిన పూర్తిచేయాలని ఆర్డీవో కిరణ్ కుమార్ ఆదేశించారు.గురువారం గూడూరు పట్టణంలోని సాధుపేట ప్రాంతంలో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను గూడూరు ఆర్డీవో పరిశీలించారు. ఇందులో భాగంగా కాంట్రాక్టర్లతో త్వరలో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు . గూడూరు పట్టణంలోని సాధపేట ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పరిశీలించారు .ఈ సందర్భంగా ఆర్డీఓ మీడియాతో మాట్లాడుతూ గడపగడప ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గూడూరు పట్టణ పరిధిలో 124 అభివృద్ధి పనులు చేపట్టామని వాటిలో 44 పనులు పూర్తికాగా మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.వాటిని కూడా మరో రెండు నెలల్లో పూర్తయ్యే విధంగా ప్రణాళిక రూపొందించి వాటిని పూర్తి చేస్తామని తెలిపారు.అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు . ఈ కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు,మున్సిపల్ డీఈ శ్రీరాం మూర్తి,కాంట్రాక్టర్లు సుమన్ రెడ్డి,డేగా సురేష్ తదితరులు ఉన్నారు.